# చలో ఇందూర్.

**–ఈనెల 29న నిజమాబాద్ లో కేంద్రీయ పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభం.**

**–కోరుట్ల నియోజకవర్గం రైతుల ప్రజలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.**

**–భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్**



కోరుట్ల జూన్ 24 (వుదయం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం నిజామాబాద్ జిల్లాకి పసుపు బోర్డు కేంద్రీయ కార్యాలయాన్ని ప్రకటించింది ఇందులో భాగంగా తేదీ 29 6 2025 న ఇట్టి పసుపు బోర్డు కేంద్రీయ కార్యాలయాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా కేంద్ర హెూంమంత్రి అమిత్ షా విచ్చేస్తున్నారు ప్రారంభం అనంతరం రైతు సమ్మేళనం బహిరంగ సభలో పాల్గొంటారని నియోజకవర్గ రైతులు ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ కోరారు 40 సంవత్సరాల రైతుల చిరకాల కాంక్షనీ నెరవేర్చిన భారత ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి కి కోరుట్ల నియోజకవర్గం రైతుల పక్షాన ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ తెలిపారు

# బదిలీ పై వెళుతున్న అదనపు ఎస్పి భీమ్ రావు.

**–అదనపు ఎస్పీ భీమ్ రావు కు ఆత్మీయ వీడ్కోలు.**

**–జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**



జగిత్యాల జూన్ 24 (వుదయం ప్రతినిధి) బదిలీ ల్లో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కి బదిలీ పై వెళుతున్న అదనపు ఎస్పి భీమ్ రావు ని జగిత్యాల జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ శాలువాతో సన్మానించి ఆత్మీయ వీడ్కోలు తెలిపారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అదనపు ఎస్పీగా పని చేసిన భీమ్ రావు సేవలు అభినందనీయమన్నారు ప్రభుత్వ అధికారులు ఉత్తమ సేవలందిస్తే గుర్తింపు పొందుతారనడానికి భీమ్ రావు ఒక నిదర్శనమన్నారు జిల్లాలో జరిగిన అసెంబ్లీ పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇతర గ్రూప్ 1,2,3,4, ఇతర పోటీ పరీక్షల్లో నిర్వహణలో పోలీస్ శాఖ తరపున చేయవలసిన భద్రతాపరమైన ఏర్పాట్లు పూర్తి చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా విజయవంతంగా నిర్వహించడానికి ఎంతో కృషి చేశారన్నారు ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సర్వ సాధారణమని ఎక్కడ విధులు నిర్వహించిన అంకిత భావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు అనంతరం అదనపు ఎస్పి భీమ్ రావు మాట్లాడుతూ జిల్లాలో సుమారు 22 నెలల పాటు నిర్వర్తించిన విధులు సంతృప్తి నిచ్చాయని పోలీస్ అధికారులు సిబ్బంది సహకారం రువలేనిదన్నారు సమర్థవంతంగా పని చేసి మధుర స్మృతులతో బదిలీ పై వెళ్లడం ఆనందంగా ఉందన్నారు ఈకార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్ రాములు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ వేణు సైదులు ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్ ఆరిఫ్ అలీ ఖాన్ కరుణాకర్ శ్రీధర్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎన్ ఎస్ వి లో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు నైపుణ్యా శిక్షణ తరగతులు.



జగిత్యాల జూన్ 24 (వుదయం ప్రతినిధి) స్థానిక ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ టాస్క్ ఆధ్వర్యంలో మారుతున్న ఉద్యోగాల ఎంపిక ప్రక్రియకు అనుగుణంగా ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాలలో నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యాలు నేర్చుకొని కార్పొరేట్ ఉద్యోగాల సాధనలో ముందుండే విధంగా ఉద్యోగ సాధనకు కావలసిన మెలకువలను ఏడు రోజుల పాటు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మహేంద్ర ప్రైడ్ తరగతులను నిర్వహించడం జరిగింది టాస్క్ నాంది ఫౌండేషన్ వారు సంయుక్తంగా నిర్వహించిన నైపుణ్య శిక్షణ తరగతులలో విద్యార్థులకు కమ్యూనికేషన్స్ స్కిల్స్ పర్సనల్ స్కిల్స్ రెస్యూమ్ ప్రిపరేషన్ గ్రూప్ డిస్కషన్ ప్రజెంటేషన్ స్కిల్స్ టెలిఫోనిక్ రౌండ్ తో పాటు ఫేస్ టు ఫేస్ ఇంటర్వ్యూ ను ఎలా అధిగమించి ఉద్యోగాన్ని పొందవచ్చని ప్రాక్టికల్ సెషన్స్ ద్వారా వివరించడం జరిగింది కార్పొరేట్ రంగంలో డిగ్రీ చదివే విద్యార్థులకు ఎక్కువ సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు ఉన్నప్పటికీ ఆ ఉద్యోగానికి సరిపడే టాలెంట్ విద్యార్థులకు లేకపోవడం ద్వారానే వారు ఉద్యోగాలు సాధించలేకపోతున్నారని డిగ్రీ ఫైనల్ ఇయర్ తోనే ఉద్యోగాలు సాధించే విధంగా ఇలాంటి తరగతులు నిర్వహించడం ద్వారా ఖచ్చితంగా ఉద్యోగాలు సాధిస్తారని దానికి నిదర్శనమే గత సంవత్సరము ఎన్ఎస్వి డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో బ్యాంకింగ్ సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగాలు సాధించడమే దానికి నిదర్శనం అని టాస్క్ డిస్టిక్ రిలేషన్షిప్ మేనేజర్ ఐలనేని గంగా ప్రసాద్ తెలుపుతూ ప్రత్యేకంగా ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాలను అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో రాబోయే రోజుల్లో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు కచ్చితంగా ఇలాంటి ట్రైనింగ్ క్లాసెస్ అందించడంలో ఎల్లప్పుడూ తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ వారు ముందంజలో ఉంటారని విద్యార్థులకు ఉద్యోగ సాధనకు కావలసిన ప్రతి అంశాన్ని అందిస్తుందని దీనిని డిగ్రీలో చేరే విద్యార్థులు డిగ్రీ చదువుతున్న విద్యార్థులు డిగ్రీ ఫైనల్ ఇయర్ పూర్తి చేసే విద్యార్థులు టాస్క్ లో రిజిస్ట్రేషన్ చేసుకొని ఇట్టి అవకాశాలను వినియోగించుకోవాలని ప్రత్యేకంగా కోరారు ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్ ప్రిన్సిపాల్ గోపు మునిందర్ రెడ్డి మహేంద్ర ప్రైడ్ ప్రోగ్రాం లో పాల్గొన్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు

# డ్రగ్స్ కు నో చెప్పండి.

**సబ్ ఇన్స్పెక్టర్ రాంచంద్రం**

**ఏఎస్ఐ సత్తయ్య**

కోరుట్ల జూన్ 24 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కోరుట్ల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ కు నో చెప్పండి అని అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ రాంచంద్రం ఏఎస్ఐ సత్తయ్య లు విచ్చేసి డ్రగ్స్ వలన యువత ఎదుర్కొనే సమస్యలు డ్రాగస్సును నిరోధించడం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ రాంచంద్రం మాట్లాడుతూ యువతను నిర్వీర్యం చేసే సమస్యల్లో భయంకరమైనది డ్రగ్స్ వాడడం అని డ్రగ్స్ తీసుకోవడం వలన ఆరోగ్యం పాడై శరీర అవయవాలు పనిచేయకుండా అయి జీవన ప్రమాణం తగ్గి యువత వారి విచక్షణ మర్చిపోతారని తద్వారా కుటుంబం కాకుండా జిల్లా రాష్ట్ర అభివృద్ధికి ఆటంకమని డ్రగ్స్ వలన కలిగే అనర్థాలను విద్యార్థులకు చక్కగా వివరిస్తూ అవగాహన కల్పించారు విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు అనంతరం కళాశాల



కరస్పాండెంట్ ఎంఏ భారీ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో యువత కీలకమని యువత మీదే దేశాభివృద్ధి ఆధారపడిందని యువత డ్రగ్స్ కు బానిస కావద్దని డ్రగ్స్ వలన కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ రాం చంద్రం ఏఎస్ఐ సత్తయ్య పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ వారి ప్రిన్సిపాల్ సెలిన్ భారీ చైర్మన్ ఎంఏ ఆది ఉపాధ్యాయని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పెంచిన స్టూడెంట్ పాస్ ధరలు తక్షణమే తగ్గించాలి.

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల జూన్ 24 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్డులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్టీసీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు అనంతరం ఆయన విద్యార్థులు స్కూల్ కాలేజ్ కి సమయానికి వెళ్లేలా అధికారులు వారికీ బస్ సౌకర్యం కల్పించాలని పక్క ప్రణాళికతో ఉండి విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోకి బస్సులు కావాలని మరిన్ని రిక్వెస్ట్ స్టాప్ లు కావాలని అధికారులను కోరారు పెంచిన స్టూడెంట్ పాస్ ధరలు తక్షణమే తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ సమావేశంలో ఆర్ఎం రాజు డివిఎం భూపతి రెడ్డి కోరుట్ల డీఎం మనోహర్ ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# గాయత్రి బ్యాంక్ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత.

**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల జూన్ 24 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గాయత్రి బ్యాంక్ మెట్పల్లి ఖాతాదారులైన మెట్పల్లి మండలం వేంపేట గ్రామానికి చెందిన కల్లెడ నర్సయ్య కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించగా గాయత్రి బ్యాంకు ప్రతి ఖాతాదారులకు గాయత్రీ నిర్భయ సేవింగ్ పథకం ద్వారా ప్రతి ఒక్కరికి లక్ష రూపాయలు ఇన్సూరెన్స్ సదుపాయం అందించగా మంగళవారం కల్లెడ నర్సయ్య కు సంబంధించిన లక్ష రూపాయల చెక్కును నామిని అయినా అతని భార్య కల్లెడ దేవమ్మకు కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ చేతుల మీదుగా అందజేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గాయత్రి బ్యాంకు నిర్భయ సేవింగ్ ఇన్సూరెన్స్ ఉండడం వల్ల ప్రతి ఖాతాదారులకు ప్రమాదవశాత్తు జరిగితే ప్రమాదాలకు ఇది వర్తింప చేయడం చాలా మంచి పాలసీ అన్నారు ఇటువంటి సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శివకుమార్ ఫీల్డ్ ఆఫీసర్ మధు అరుణ్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్ ఎస్ కే (ఖత్రి) సమాజ్ నూతన కార్యవర్గ ఏర్పాటు.

**–అధ్యక్ష కార్యదర్శులుగా దొండి నందలాల్ శికారి గోపి కృష్ణ ఏకగ్రీవ ఎన్నిక.**



కోరుట్ల జూన్ 24 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ సోమవంశ సహసర్జన క్షత్రియ సమాజ్ పట్టణ నూతన అధ్యక్షులుగా దొండి నందనాల్ ప్రధాన కార్యదర్శిగా శికారి గోపి కృష్ణ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మంగళవారం ఎస్ ఎస్ కే భవన్ లో ఎన్నికలు నిర్వహించారు ఇట్టి ఎన్నికలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారి కి పోటిగా ఎవరులేనందున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా ధోండి నందులాల్ ప్రధాన కార్యదర్శి గా శికారి గోపి కృష్ణ కోశాధికారిగా జమామ్ జ్యోతి రాజేంద్ర ప్రసాద్ నూతనంగా ఎన్నికైన వారికి మాజీ అధ్యక్షులు గంటేడి ప్రభాకర్ శికారి విజయ్ గంటేడి శ్రీనివాస్ జమాన్ జ్యోతి శ్రీనివాస్ బచ్చువాల సంజీవ్ బాదం పురుషోత్తం చాప్ల లక్ష్మి నారాయణ బచ్చల కిషాన్ గంగామోహాన్ లు అభినందనలు తెలిపారు

# కాంగ్రెస్ అగ్ర నేతల చిత్రపటాలకు పాలాభిషేకం.



కోరుట్ల జూన్ 24 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులు తొమ్మిది రోజులోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలకు పైగా విడుదల చేసి గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ నాయకుడు చేయని రీతిలో ప్రజా పాలన సాగిస్తున్న సందర్భంగా కథలాపూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపాలకులకు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణ మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి వైస్ చైర్ పర్సన్ పులి శిరీష హరిప్రసాద్ డైరెక్టర్ ఎండి ఆఫీస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి రాధాకృష్ణ లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో 9 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి ఇప్పటివరకు ఒక కోటి 49 లక్షల 39 వేల 111 రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాని దేనిని గడిచిన ప్రభుత్వంలో కొండలకు గుట్టలకు రహదారులకు వెంచర్లకు రైతుబంధు ఇచ్చే వారిని కానీ ఈ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ భూములకు ఎకరాకు 12 వేల రూపాయల చొప్పున దిగ్విజయంగా అందించారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు అనంతరం నాయకులు కార్యకర్తలు టపాసులు పెంచి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సోనియా గాంధీ రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రివర్గానికి అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్ జిల్లా కార్యవర్గ సభ్యులు ధనుంజయ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాశవత్రి వంశీ ఎస్సీ సెల్ పంబాల శంకర్ బిసి సెల్ లింగ గౌడ్ మండల్ సోషల్ మీడియా కన్వీనర్ కూన అశోక్ తలారి మోహన్ ఆకుల సంతోష్ జవాజి చౌదరి అంగ మహేష్ ఎండి మోయినోద్దీన్ సాయబు రాజగంగారం కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారం.

**–రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే రామ కృష్ణా రావు**

**–ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహెూత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి.**

**–ప్రతి పట్టణంలో కనీసం 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.**

**–పెండింగ్ డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారుల ద్వారా పూర్తి చేయాలి.**

**–రైతులకు సమృద్ధిగా ఎరువుల సరఫరాకు పకడ్బందీ చర్యలు.**

**–లక్షా 25 వేల ఎకరాల ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణ లక్ష్యంగా చర్యలు.**

**–ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్.**






జగిత్యాల జూన్ 24 (వుదయం ప్రతినిధి) ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే రామ కృష్ణా రావు అన్నారు మంగళవారం హైదరాబాద్ నుంచి సిఎస్ కే రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి కోండా సురేఖ హాజరయ్యారు వన మహెూత్సవం కార్యక్రమం ఇందిరమ్మ ఇండ్ల ఎరువుల లభ్యత ఆయిల్ పామ్ పంట విస్తరణ సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే రామ కృష్ణా రావు మాట్లాడుతూ 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయన్నారు పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందన్నారు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందన్నారు పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు వన మహెూత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహెూత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రోక్యూర్ చేస్తున్నామన్నారు ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు వ్యవసాయ సహకార సంఘాలు ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలన్నారు భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని వీటిని సాధా బైనామా ఆర్ఓఆర్ సమస్యలు పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలన్నారు టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలన్నారు ఆన్ లైన్ నుంచి వీసి లో పాల్గొన్న అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహెూత్సవం కార్యక్రమం నిర్వహించాలన్నారు జిల్లాలో మంత్రులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలన్నారు గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహెూత్సవం కార్యక్రమం తీసుకోని వెళ్ళాలని ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలన్నారు జిల్లాలో విఐపి పర్యటనల సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటేలా చూడాలన్నారు అవెన్యూ ప్లాంటేషన్ పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ పెంచాలన్నారు జిల్లాలకు కేటాయించిన వన మహెూత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అదనపు కలెక్టర్ బిఎస్ లత డిఆర్డిఓ రఘువరన్ డీఎఫ్ఓ రవి ప్రసాద్ డీఏవో భాస్కర్ పిడి హౌసింగ్ అధికారి ప్రసాద్ డిపిఓ మదన్మోహన్ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమోద్ ఆర్టికల్చర్ అధికారి శ్యాం ప్రసాద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

